Regd. No. H. NL: 18.  12 పేజీలు 75 పైసలు  15-6-1984 శుక్రవారం

రాజేశ్వరి స్టీల్స్
పోర్ సేల్ ఉమవర్తకులు
డీలర్స్ : రాశి సిమెంటు
పొణకొస్వామినాధన్ రోడ్. శిలాపుహాల్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off. 3732-5787
మాచర్ల కార్బైడ్, అంగ్లేజులు,
రౌండ్స్, సిమెంటు హోల్ సేల్‌గా
వరసమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.

# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 55  సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి  సంచిక 24

SUGUNA సుగుణా
మోటార్లు, పంపుసెట్లు
మోనోబ్లాకులు. పిస్టను పంపులు
జెట్ పంపులు లభించును.
Phone: 5189 Res. 5153
M/s మూర్తి ఇంజనీరింగ్ కం.,
సుబేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.

# ఆ 'గడ్డే' ఇప్పుడు ఉరితాడు అయింది!

విశాఖపట్నంలో ఇటీవల జరిగిన తెలుగుదేశ మహానాడు వరకు పుణ్యమా అని తెలుగుదేశంపార్టీకో అన్నా ఇక్కడ జరిగిన పరిణామాలు అనంతపురం జిల్లా నాయకులు పెద్దలకే సూచనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా జరిగిన మహానాడువరకు వస్తే అంగానే ఆయనలో వున్న అతిశయాన్ని దర్పాన్ని మరింత పెంచినట్లున్నాయి మంత్రులు శాసనసభ్యులు అవినీతికార్య కలాపాలకు పాల్పడుతున్నారని విన్నా

హైదరాబాదులేఖ

దులుకన్తే ఏకంగా ఆయన వారిని నడు వేదికగా వరిగణిస్తూ అటువంటి గడ్డి తినకూడదని వ్యాఖ్యానించారు. అగడ్డి మాటే ఇప్పుడు ఉరితాడుగా మారి పార్టీ పీకనొక్కడానికి ప్రయత్నిస్తున్నది.

ఈ విషయంలో మహానాడులోనే మంత్రులు నాదెండ్ల భాస్కరరావు శ్రీనివాసులురెడ్డి అసంతృప్తి చెంది మిగతా సమావేశాలను బహిష్కరించారు. ఆ తర్వాత అది పెద్దవివాదమై కూర్చుంది. అయినప్పటికి ముఖ్యమంత్రి నోటినుంచి అధికంగా అనలేదనే వివరణ రాలేదు అన్నగారేమో అమెరికావెళ్ళారు. అనంతపురంజిల్లాకుచెందిన ఒక శాసనసభ్యుడు ఇదేసమస్యపై ముఖ్యమంత్రిని తీవ్రంగా దూషించి పార్టీనుంచి బయటపడగా అదే జిల్లాకుచెందిన మరోయిద్దరు శాసనసభ్యులు రాజీనామా సంకల్పాన్ని ప్రకటించారు. ఈ సందర్భంలో పార్టీప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర చేసినప్రకటన కూడా గడ్డితింటున్నారనే మాట ముఖ్యమంత్రి అన్నారని ధృవపరచేదిగావుంది. మొదట్లో ముఖ్యమంత్రి ఈమాట అన లేదని ఆయన కమసన్నలలో మెలగాలని ప్రయత్నించే కాలిగ్రఫ్ ప్రసూన వంటి శాసనసభ్యులు ఖండించారు.

—కొరవ 7 వ పేజీలో

## రెండు సాష్టాంగ ప్రణామాలు?

విశాఖపట్టణం 'మహానాడు'లో మహానాయకుడికి భక్తపరమాణువులు సాష్టాంగ దండప్రణామాలాచరించి, ఆత్మగౌరవాన్ని అంకితం ఎక్కించిన సువార్త విన్నాం, పత్రికల్లోచూచి తరించాం, వరకు పరమాణువుల్లో నెల్లూరు వారు ఉంటారని అనుకోలేదు,

కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూచినవారు చెప్తున్నదాన్ని బట్టి మనజిల్లా కి చెందినపలుకు పెద్ద, ఒక చిన్న శాసనసభ్యులు అన్నగారికి సాగిలబడి మొక్కారట.పాపఫలా ఏమైనా తీసుకొన్నారో లేకో తెలియదు గానీ, వారి భక్తిప్రపత్తులకు శ్రీవారు 'ఆనం'దపరవశులైపోయారట.

పసివాడు పోనీండి గానీ, పెద్దాయన —అంత పెద్దాయనకదా— ఎట్లా సాష్టాంగపడడానికి సిద్ధమయ్యాడబ్బా!

# పాపిరెడ్డి తాడోపేడో తేల్చుకుంటాడా?

'అసంతృప్తి ఉంది; ఐతే ఇది సమయం కాదు'

—అంటారు 'తెలుగుదేశం' పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి.

'దేనిమీద అసంతృప్తి....రామారావుగారి విధానాలపైనా; ఆయన ప్రవర్తనపైనా; పాలనావిధానంమీదనా.... ఇవన్నీకాక మరేదైనా కారణమా?' అంటే, స్పష్టంగా సూటిగా చెప్పకుండా— పార్టీలో పెత్తనమేదైనా వుందికదా?'' అన్నారాయన.

మొన్న 10 తేదీ నెల్లూరొచ్చినప్పుడు పాపిరెడ్డిగారితో కాసేపు డి. ఎస్. రెడ్డిగారింట్లో ఇష్టాగోష్టిగా మాట్లాడితే, ఎక్కువ చెప్పరు; అడిగినదానికి సమాధానం ఇచ్చినట్లే ఉంటాడు. ఏమీ ఇవ్వనట్లూ వుంటాడు

"సమయం కాదంటున్నారే; దేనికి సమయంకాదు?'' అని సూటిగా అడిగితే, "తేల్చడానికి, రామారావుగారు లేనప్పుడు సమయంకాదుగదా! వచ్చిన తర్వాత మాట్లాడుకోవచ్చు. అప్పుడు కావాలంటే ఏనిర్ణయమైనా చేయవచ్చు.' అన్నారు.



రామారావుగారు అమెరికా యాత్రనుంచి తిరిగివచ్చిన తర్వాత, రావు ఆయనతో అన్నివిషయాలూ మాట్లాడదలచుకొన్నారట, ఐతే పార్టీలో తిరుగుబాటుకుఅవకాశంవుందనికానీ, పార్టీనుంచి పెద్దసంఖ్యలో వలసపోయే పరిణామం ఉంటుందనికానీ పాపిరెడ్డిగారు అనుకోవడం లేదట. ఒకప్పుడు నాదెండ్ల భాస్కరరావు తిరుగుబాటు చేస్తాడనేమాట గట్టిగా వినవచ్చింది. కానీ, ఇప్పుడంతా సద్దుకొన్నారని; ఎవరూ ఆ ధోరణిలో లేరని ఆయనంటాడు.

కులతత్వంగూర్చి ఎక్కువగా చెప్తున్నారు కదా, ఏమిటది. అని అడిగితే దానికి అటూయిటుగా సమాధానం ఇచ్చారు. ఒక్కొక్కసారి కాకతాళీయంగా ఒకేకులానికి చెందినవారు కొన్ని ముఖ్యమైన స్థానాల్లో వుండటం జరగవచ్చునంటూ ఈ విషయంలో అసంతృప్తి వున్నమాటవాస్తవమేననికూడాఅన్నారు. ఐతే ఇంతకూ దేనిమీద తన అభిప్రాయంగా ఏమీచెప్పకపోయినా, మనస్సులోపల ఏదోవుంది; పైకి అనలేకున్నారు. కేశవరెడ్డి రాజీనామాను సమర్థించలేదుగానీ, అందుకు కారణం ధల్లా సుబ్బరాయుడికి పదవియివ్వడమేకదా.అన్నాడు, అంటే కులాభిమానమే ఈ మునరానికి మూలం అని పాపిరెడ్డిగారి అభిప్రాయంగా మనం అనుకోవచ్చు.

విశాఖపట్టణం 'మహానాడు'- పసుపు చొక్కాల ప్రస్తావనవచ్చింది.అనిర్ణయం తీసుకొన్నది ఉపేంద్ర చంద్రబాబునాయుడు, తాను అట. రామారావుకు ఏమీసంబంధంలేదట. ఐతే చాలామంది పసుపుచొక్కాలు వేసుకరాలేదట, దాన్ని గురించి అక్కడేమీ పట్టించుకోలేదట

'మంత్రులు గడ్డితింటున్నా'రన్నమాట మనజిల్లామంత్రిని వుద్దేశించి, అయన్ను చూస్తూ అన్నారని అనుకొంటున్నారు కదాఅంటే, మళ్ళీ అవుననీ కాదనీ చెప్పకుండా దాటేశారు పాపిరెడ్డిగారు. శ్రీనివాసులురెడ్డిగారు రాజీనామా చేస్తారని కూడా వదంతివుందికదా-అంటే, దానికి దొంకతిరుగుడుగా జిల్లారాజకీయల్లోకి వచ్చారు, 'అదేపనిగా మామీద దాడీలు

— కొరవ 7 వ పేజీలో

ఫోన్స్: 4670 నుండి 4679.

అనుభవజ్ఞులైన పనివారలచే శుచిగా,
షడ్రుచులందించు
సింహపురి రెస్టారెంట్
(ఎయిర్ కండిషన్డ్)
శాకాహారం

పరిశుభ్రమైన వాతావరణం - పిలవంగానే పలికే
రూం బాయిస్ - చక్కని విశాలమైన గదులు -
విశ్రాంతికి - వ్యాపారానికి అనుకూలమైన లాడ్జి
హొటల్ సింహపురి
రైల్వేస్టేషన్ రోడ్డు-నెల్లూరు

మీరు సాయంకాలం సేదతీర్చుకుంటూ, ఉపాహారం తీసుకునేందుకు మా ఆవరణలోని 'లాన్' మీకు స్వాగతం పలుకుతోంది.

# యాభయ్యేళ్ళొచ్చినా కరెంటు కుంటుతూనే ఉంది!

విద్యుద్దీపాలకి నోచుకుంటారా.

కరెంటు దీపాలు వెలగకముందు. గుడ్డిలాంతరు వెలుతురులో - ఈ సింహపురిసీమ చీకటిగానే వుండేది. కాంతిహీన అంధకారంలో విద్యుద్దీపం వెలిగిస్తే అనుభవం - స్విచ్ వేయగానే గుప్పుమని లైటువెలిగి ఇల్లంతా కాంతివంతమౌన్న వాటిఅనుభూతి. అది అనాటి సింహపురీయులలో కలిగించిన సంబరం, ఆ వేడుక, ఆ ఆనంద ఉత్సాహం. ఇవేవీ నాకు తెలియవు. అప్పటికి నేనింకా ఊహాప్రపంచ నడవలేదు, కానీ గొప్పసంబరమనే ఊహిస్తున్నాను. 1934 జూలై 6 తేదీన, కరెంటుదీపములంటే, ఆనాటి పత్రికలుకూడా ఏవి అందుబాటులో లేవు. 'జమీన్‌రైతు' ప్రచురణ అప్పట్లో ఆగిపోయింది. మరొకటి వర్ధిల్లా పత్రికలుకూడా లేవు.

ఒక ఉదాహ! ఒకదారిత్రకారాకంగా మిగిలిపోయ్యింది అనాటి ప్రారంభోత్సవ కార్యక్రమం.

అప్పటి మద్రాసు ప్రభుత్వంలో మామెంబరుగావున్న కె. ఎ. రెడ్డినాయుడు గారు మన విద్యుదీకరణకు ప్రారంభోత్సవం చేశారు. అప్పట్లో ఈ విద్యుదీకరణ కార్యక్రమం ప్రభుత్వ పర్యవేక్షణ కాక, ప్రయివేటు వ్యాపారసంస్థ యాజమాన్యంలో సాగేది. దాని అండ్ దారి అనే మద్రాసు వ్యాపారసంస్థకు చెందిన 'పవర్ అండ్ లైట్' కంపెనీ మన నెల్లూరు ఎలక్ట్రిక్ సప్లై కార్యకలాపాల్ని నిర్వహించి విద్యుదీకరించింది.

నెల్లూరులో మొట్టమొదట కరెంటు కనెక్షన్ తీసుకున్నది డి. ఎ. నారాయణరావుగారట. రెండవవారు టి. ఆదిశేషయ్య. తర్వాత ఎం. పురుషోత్తమరావు.

> **ఇప్పటికీ 600 కుగ్రామాలు విద్యుచ్ఛక్తికి నోచుకోలేదు!**

దారి అండ్ దారి కంపెనీని 1951 సెప్టెంబర్ 18 తేదీన ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నది. ఆ పదిహేడు సంవత్సరాలలో జిల్లాలో మొత్తం ఎలక్ట్రిసిటీ కనెక్షన్ల సంఖ్య 1702. అంటే, ప్రయివేట్ సంస్థ యాజమాన్యంలో విద్యుదీకరణ కార్యక్రమం చాలా మందకొడిగా సాగిందన్నమాట. తర్వాత పదేళ్ళలో— 1956 సంవత్సరాంతానికి- జిల్లాలో 32 గ్రామాలు విద్యుదీకరించబడ్డాయి. మరి రెండేళ్ళలో- 1958 మార్చినాటికి- జిల్లాలోని తాలూకా కేంద్రాలన్నిటికీ విద్యుత్ సరఫరా జరిగింది. తాలూకా కేంద్రాల కరణ వివరాలు ఇవి—

కోవూరు - మార్చి 1944
గూడూరు - సెప్టెంబరు 1951
కావలి - అక్టోబరు 1954
వెంకటగిరి - జనవరి 1958
సూళ్లూరుపేట - ఫిబ్రవరి 1958
ఆత్మకూరు - మార్చి 1958
రాపూరు - మార్చి 1958
ఉదయగిరి - మార్చి 1959

తాలూకా కేంద్రాలనుంచి, గ్రామాలకు వస్తే, మొట్టమొదట విద్యుచ్ఛక్తి వైభవానికి నోచుకున్న గ్రామం పడుగుపాడు, బహుశా కోవూరుకు 'జంట గ్రామం' కావడంవల్లనే పడుగుపాడుకి అదృష్టం పట్టిందేమో!

జిల్లాలో విద్యుదీకరణ బాధ్యతను 1951 లోనే ప్రభుత్వం చేపట్టినా; తొలి

—కొరవ 11 పేజీలో

# కాయగూరలా- ఇవి నిప్పు కణికలా?

నిత్య జీవితావసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా ధాన్యం ధరలు పెరగడంలేదని గతవారం వ్రాశాము. ఇటు వినియోగదారులు, అటు రైతులుకూడా మోయలేనంత బరువుగా. భారంగా వుంటున్నవి కాయగూరల ధరలు. వంకాయలు దోసకాయలకంటే మాంసం చవక, గుడ్లు పరీసుగా వున్నాయనే భావం ప్రజల్లో ఏర్పడిపోయింది. కూరగాయలు పండించేది రైతులేగదా. వాటి ధరలు పెరగడం వారికే ఆదాయంగదా అనిపించవచ్చు. కాని రైతులందరూ కూరగాయలు పండించరు; అందరు వినియోగదార్లవలెనే. రైతుల్లో మాటికొంతైక్ రొమ్మిదిమంది కూరగాయలు కొనేవాళ్ళే. అందువల్ల కూరగాయల ధరల భారం రైతులకు, రైతేతరులకు సమానమే.


నెల్లూరు మార్కెట్‌లో ఈరోజు (11 తేది) కూరగాయల ధరలు ఈవిధంగా వున్నాయి. ఇటీవలిధరలతో పోలిస్తే ఇది చాలతక్కువ; అతి చౌకఅన్నా అతిశయోక్తికాదు. వారంరోజుల క్రితం ముఖ్యమైన కూరగాయ క్రిందకు లెక్కకురాని బెండకాయలు, బీరకాయలు కిలో మూడు రూపాయలు; ఈనాడు సరిగా అందులో సగం; అన్నిటికంటే ఈరోజు టొమేటోలు ధరతక్కువగావున్నాయి; కిలో రూ1-20 ఇదే టొమేటోలు కిలో ఎనిమిదిరూపాయలుకూడా అమ్మింది. పచ్చిమిర్చి ఈ రోజు కిలో నాలుగురూపాయలు; అవే ఆరేడురూపాయలు అమ్మినరోజులుకూడా వున్నాయి! అంటే కూరగాయల ధరలు నిలకడగావుండటంలేదు; ఏరోజుధర ఆ రోజే. ఈరోజు రూపాయివున్నది రేపు నాలుగురూపాయలు కావచ్చు. అట్లా దుడుకుడుగా వుంటున్నది కూరగాయల ధరల వ్యవహారం. 11 తేది ధరలు దిగువ ఇస్తున్నాము, ఇవి హోల్‌సేల్ ధరలు—

| | | |
|---|---|---|
| వంకాయలు | (10 కి) | 17.00 |
| బెండకాయలు | .. | 17.00 |
| కాకరకాయలు | .. | 14.00 |
| పచ్చిమిర్చి | .. | 46.00 |
| చేమగడ్డలు | .. | 22.00 |
| కర్రగడ్డలు | .. | 22.00 |
| బీన్స్ | .. | 45 నుండి 60.00 |
| బీరకాయలు | .. | 8.00 |
| క్యాబేజీ | .. | 28.00 |
| క్యారెట్ | .. | 18.00 |
| బీట్‌రూట్ | .. | 12.00 |
| టొమేటో | .. | 12 నుండి 15.00 |
| అల్లం | .. | 100.00 |
| గోరుచిక్కుళ్లు | .. | 15.00 |
| తియ్యకంద | .. | 22.00 |
| దొండకాయలు | .. | 16 నుండి 19.00 |
| అరటికాయలు | 100 | 40.00 |
| మంచినిమ్మకాయలు | 100 | 16 నుండి 25.00 |

## కాయగూరల ధరలు అదుపులో ఉండాలంటే పెరటితోటల పెంపకం ఒక్కటే మార్గం!

ఇవి హోల్‌సేల్ ధరలు మార్కెట్‌లోనే చిల్లరధరలు ఒక అంగడిలో వున్నట్లు ఇంకొక అంగడిలో లేవు. మొత్తంమీద చూస్తే హోల్‌సేల్ కంటే చిల్లర ధర కిలోకు అర్థరూపాయకు పైమాటే! ఇక బజార్లలోనే వీధుల్లోని

—కొరవ 11 పేజీలో



FOR ALL TYPES OF NEAT PRINTING

*Sarathy Printers*

Danduvari Street, Nellore-524 001

Especially Books in English & Telugu.

New MECO-MIX



HANDSOME HARDWORKING -A PROMISE FOR LIFE.

గొప్ప తగ్గింపుధర
మీ వంటింటికి అలంకారమేకాదు
మీ ఇల్లాలికి ఎంతో సహాయకారి
న్యూ మెకోమిక్స్
అసలు ధర: 1020/-
తగ్గింపు ధర: 970/-
ఈ అవకాశం 30-6-84 వరకు మాత్రమే.
సేల్సు & సర్వీస్
సాయినాథ్ & కో
నెల్లూరు
ఫోను: 5078

# బొబ్బిలి బ్రహ్మన్నతో కృష్ణంరాజు దశ తిరిగింది!

ఏనాడో కృష్ణంరాజుని గురించి రాసేందుకు కలాలు వేరు ఉత్సాహపడుతున్నాయి: కలగురించిన వివరాలు వెలువడుతున్నాయి.

గతంలో నిరంతర విజయం పరిచయపత్రాలుగురించి ప్రచారకాండలో రకరకమైనవివ్వని ప్రాధాన్యత కృష్ణంరాజుకివ్వలేదు. అతనికి అనుచరవర్గంలేదు: ఓ పెయింగ్ ప్రాపగండా లాంటి ఇక్కడి స్థాయి ప్రచారం-పత్రికల్లో కృష్ణంరాజు వెనక లేని మూగా వచ్చుపడ్డ హీరోలకి చేసినదానిలో చిన్నదైనా జరిగిన దాఖలాయి కాని వ్యవహారం.

బొబ్బిలి బ్రహ్మన్న అందించిన విజయంతో మూడుమాసాలకే లక్షకొద్దీయా అందరూ. ప్రముఖహీరోల కాల్షీట్ల కోసంపడిగాపులు కాస్తున్న దాదాపుఅందరుమార్కెట్లలో ఆ గురించిన్న ఇలా చూస్తున్నారు. ఆయనకి విని హాయిలేదాదేని యుగాపిలుస్తూ చేసే దాదాపుఅంది కృష్ణంరాజు గొప్పతనాన్ని గురించి మహానటుడుగా ప్రచారం చేస్తున్నారు.

ఈ వేడుకలి చూసి ఏది వరవరా నవ్వుకోవాలో తెలియటంలేదు కృష్ణంరాజు ఎందుకంటే అతని సినీజీవితంలో ఇదే తొలివిజయం కాదు ఇప్పటికే చాలా చిత్రాలు విజయాలు పొందాయి. అట్లాగే దాదాపు ఆడలేదు. విజయానికి ఆతనొక్కడే కారకుడు కాదు అపజయానికీగూడాను.

కాని విజయం పొందినప్పుడు దాని ప్రాధాన్యతను తగ్గించేందుకు అపజయం కలిగినప్పుడు రంగుల పులిమే దుకాణదార్లను ప్రయత్నించారు ఇతర హీరోల భజనమండళ్ళు. అతని స్వంత సినిమాలు తప్ప ఇతర నిర్మాతల చిత్రాలు విజయంకావు అని గ్యాసిరాంబ్ చేశారు.

కృష్ణంరాజు ఎటువంటి పాత్రలకు బాగుంటాడో అతనితో చిత్రాలుతీసే చాలా మందికి తెలియదు. అతనిచేత గంతులేయిస్తారు. తేలిక పాత్రలు యిస్తారు, మరీ నాలాయక శృంగార పాత్రలు యిస్తారు. ఇలాంటివాటిల్లో తెరపై అతను బాగుండడు అన్నజ్ఞానంలేదనుకొనేటందుకు నిర్మాతకి తెలీదు, అభినయంలో ఎందరినో ప్రదర్శించగల నటుడు కృష్ణంరాజు అతనికెలాంటిపాత్ర బాగుంటుందో తెలిసిన ప్రభాకరరెడ్డి లాంటి వాళ్ళు చాలా తక్కువమంది. అందుకే తరతరాలకు అమరదీపం బొబ్బిలి బ్రహ్మన్న లాంటి శక్తివంతమైన పాత్రలతో గాంధీ పుట్టినదేశం ధర్మాత్ముడు సీతారాములు లాంటి చిత్రాల్లోని వరిణతమైన పాత్రలు మనకి గుర్తుంటాయి.

బాగా గమనిస్తే మనకి తేలవలసిన విషయం ఏమిటంటే అమరదీపం జన్మించిన చిత్రాల్లోని ప్రధానపాత్రలు కింద పైకి వెంటవెంట్రుక అంతరాళ్ళ-బొబ్బిలి బ్రహ్మన్నలో మనకి దర్శనమిస్తుంది.

వడ్డివారాన్ని కాలితో ఎగనెట్టేసిన కృష్ణంరాజు తీవ్రమైన కృషితో ఈ విజయాన్ని, సాధించాడు. నేను అనవికి

—కొనసా 11వ పేజీలో

# సెక్స్ సూత్రం విజృంభిస్తూంది!

స్మిత, అనూరాధ, జ్యోతిలక్ష్మి జయమాలిని— వీరికున్న డిమాండ్ రెండవ శ్రేణి హీరోయిన్లకు లేదంటే మనం ఆశ్చర్యపోనక్కరలేదు. వాళ్ల కార్తీక్ గానం వివరీతమైన వేడి పొగుతున్నారు. చరిత్రలు బాగా హొమ్ముతేమకుంటున్నారు. ఆరోజుల ఈ సెక్స్ డ్యాన్సర్లమధ్య పోటీ రెండవ శ్రేణి హీరోయిన్లకి వాళ్ళకి మధ్య పోటీ అధికంగా వుంది.

విషయం మరేంలేదు. స్మిత అనూరాధ ఎలాంటి వృత్తిభంగిమలు ప్రదర్శించి వ్యాపారాన్ని ఆకర్షిస్తున్నారో తామూ అట్లాంటివే ప్రదర్శించేందుకు కొందరు యువతులు తెగ ఆరాటపడి పోతున్నారు. అందుకుగాను డ్యాన్సు మాస్టర్ల వద్ద ప్రత్యేకశిక్షణ పొందుతున్నారు. బూతు పత్రికల్లోంచి కొత్త భంగిమల్ని అధ్యయనం చేస్తున్నారు. కొత్తగా వేషాలకోసం ప్రయత్నించే అందమైన యువతులుగూడా హీరోయిన్ పాత్రలకోసం ప్రయత్నించటం లేదు. అసలు నటనగురించి ఆలోచించాలంటేనే అయిష్టంగావుంది. సెక్సీతారగా కనిపించేందుకు తెగ ఆరాటపడిపోతున్నారు.

సూనాటి డాన్సర్‌గా ప్రవేశించేందుకు సంసిద్ధమవుతున్నారు. ఎందుకంటే ఉప పాత్రలోగాని ప్రధానపాత్రలోగాని గుర్తింపుకి రావాలన్నా, డిమాండ్ పెంచుకోవాలన్నా సాధ్యంకానివనిగా అనిపిస్తున్నది. సెక్స్ డ్యాన్సర్‌కి ఇచ్చే ప్రచారం ఏ ప్రసిద్ధతారకీ ఇవ్వడంలేదు. ఎందుకంటే నేడు పాఠకులకి చాలా సినిమా పత్రికలు బూతుబొమ్మలే అందించేస్తున్నాయి.

ఘనతవహించిన సినిమాపత్రికం ఆ మ్మకాలు ఈ సెక్స్‌తారల నగ్న చిత్రాలతోనే పెరుగుతున్నాయి. ఇందుకు అగ్రశేణిలోఉన్న పత్రికలు కూడా మినహాయింపుకాదు.

శరీరాన్ని చూపేందుకు అవకాశం ఇచ్చిన ప్రతి యువతికీ పత్రికలద్వారా మంచి పబ్లిసిటీ వస్తుంది. ఆ విధంగా పాఠకుల్ని బాగా ఆకర్షించగలదు' డ్యాన్సర్‌గా తను పాంపులాంపుల్ని చూపేందుకు సిద్ధమైతే సినిమాల్లోనూ అవకాశాలు దండిగావస్తున్నాయి, ఇతర విధాలుగానూ మంచి ఆదాయం వచ్చే వీలుంది. ఉన్నంతవరకూ మంచి డిమాండ్ ఎవరిచుట్టూ తిరగనక్కర్లేదు. కంపెనీకార్లే వాళ్ళచుట్టూ తిరుగుతుంటాయి.

కథలో హీరోయిన్ పాత్రలోనే ఇలాంటివన్నీ చొప్పించడా మనుకోండి; మరింత ఆస్వాదిస్తుంది నిర్మాతకి, మరింత డిమాండ్ పెరుగుతుంది-అసలే మనుషులు. అందుకని కథారచయితల్లో ఈ కోణంనుంచి కొత్తపాత్రల్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.



యడవల్లి హరిప్రసాద్
మద్రాసు సిసీ విలేఖరి


రేపు స్మిత అనూరాధా జయమాలిని హీరోయిన్ పాత్రల్ని ధరించినా, మనం ఆశ్చర్యపోనక్కర్లేదు. నేటిరెండవశ్రేణి హీరోయిన్లు వాళ్లమాదిరిగా అంగవిన్యాసం చేస్తూ అర్ధనగ్నంగా చిత్రమంతా కనిపించినా గుండె బాదుకోకూడదు.


# National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

RR-3470

# ముగ్గురు మంత్రులు (5 పేజి కొంవ)

చేయడం మొదలు అక్కడిక్కడేనా, సంవత్సరాలకొద్దీ కొంతమంది హరిజనులు మంత్రికి విజ్ఞాపనలు చేశారు. ఇంకో ఆమె అగ్గిపెట్ట గుర్తించారేంటా, అటువంటి ఉద్యోగులేమిట ఎందుకు చర్య తీసుకోలేదో జిల్లా అధికారులు ఈ వేళ మొత్తం వివరణ ఇవ్వాలంటూ గట్టిగా మాట్లాడారు, ఇదే ఆ సభకు హాజరైన కలెక్టర్లను కలెక్టరుగారేమ, జాయింట్ కలెక్టరు ఆశాదేవి, వలకలేమ.

అంతలోనే అది పడిపోయినా కలెక్టమ్మ మీద మంత్రిగారి మాత్రం గుర్రుగానే ఉన్నట్లుంది. హాజరువుండే పేపర్ హాస్టల్ ట్రాన్స్‌ఫర్ల వగైరాలను గూర్చి ఆమె అన కోపాన్ని రాహోలంగానే వెల్లడించివుండింది.

కలెక్టరుమీద మంత్రికి అసంతృప్తి వుంటే, ఒంటరిగా పిల్చిచెప్పడం మర్యాదగావి. ఇల్లా బహిరంగసభలో విరుచుకుపడడమేమిటి? ఎక్కడి సంప్రదాయం ఇది? పైగా సభాముఖంగా సమాధానం చెప్పకపోవడమేమిటి? ఎంత మర్యాదగా ఎంత అమర్యాదగా ఉందో చూసింది.

పొదలకూరు తర్వాత కోటరాజ్యంలో మంత్రిగారి కార్యక్రమాలంతరాయి; కానీ ఎందువల్లనో అవి రద్దయ్యాయి. అనం రాజ్యంలో తిరిగిన శాశ్వతో నల్లపరెడ్డి రాజ్యంలో ప్రవేశించకూడదు కాబోలు!

o o o

ఎక్సయిజ్ మంత్రి శీనారెడ్డిగారు పూర్తిగా ఎస్. వి. అధికంలో రెండు రోజులు వెంకటగిరి, కోట, సూళ్లూరుపేట వగైరా ప్రాంతాల్లో పర్యటించి వెళ్ళారు. మొదటిరోజు-11 తేదీ-వెంకటగిరిరాజావారి ఉన్నతపాఠశాల, హరిజనబాలుర హాస్టల్‌కు పునాదిరాయివేశారు; గోగినేని పురంలో స్కూలుభవనాన్ని ప్రారంభించి, పురిటిపాలెంలో వీరదీపాలు వెలిగించి కోటకు వెళ్లారు, కోటవమితి కలిపేదు, వెంకటరెడ్డిపాలెం, గుర్తావారిపాలెం. కోట గిరిజనవాడల్లో స్కూలు భవనాలకు ప్రారంభోత్సవాలు జరిపారు.

12 తేదీ ఉదయం పేమకూరులో మంచినీటి పథకానికి పునాదిరాయి వేసి, తర్వాత మాట్లాడుకోటలో శ్రీనివాసులురెడ్డి కార్యక్రమంలో కలుసుకొని, తమలో స్కూలుభవనాన్ని తెరిచారు. ఈ కార్యక్రమాలన్నిట్లో చంద్రశేఖరరెడ్డి, గోగి మస్తానయ్య కలిసి ఈ మంత్రివెంట వున్నారు.

o o o

శ్రీనివాసులురెడ్డిగారి కార్యక్రమం స్కూలుభవనాలకు రిబ్బను కత్తిరించడం, అక్కడక్కడా మంచినీటిపథకాలకు పునాదులు వేయడం— ఇంతే! 9 తేదీ ప్రారంభమైంది: ఇంకా సాగుతూనే వుంది. కోట సమితిలో దుగరాజపట్నం, విశ్వనాథపురం, ఈశ్వరవాక మంచినీటి పథకాలకు శంకుస్థాపన. స్కూలు భవనాలకు ప్రారంభోత్సవం— రెండూ రెండుచేతులతో చేశారు. తడ మూరులో మంచినీటిపథకానికి పునాదిరాయి వేశారు; కొత్తగుంట, కాశీపురం, గూడలిరాజుపాలెం గ్రామాల్లో స్కూలు భవనాలు తెరిచారు.

నాయుడుపేటసమితిలో శరవనంతేడు, పాల్వారు. తిరసమాల గ్రామాల్లో స్కూలుభవనాలను ప్రారంభించారు; మొంతంపూడిలో 60ఇళ్ళ గిరిజన కాలనీకి, యాతలిపాటిమిద్దిలో 24ఇళ్ళ హరిజన కాలనీకి రిబ్బను కత్తిరించారు ఈ కార్యక్రమాల్లో జిల్లా చేర్మన్ డాక్టర్ రాంచెన్నయ్య, శాసనసభ్యులు శ్రీ ఎస్. ప్రకాశం, సమితి అధ్యక్షులు శ్రీ ఎం. వి. రామరెడ్డి శ్రీ నల్లం వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 తేది సూళ్ళూరుపేట సమితిలో నెమలిమిద్ది అగ్రహారం, సేతావినగర్ కోటపోలూరు, గొల్లమడుగు, గోపాలరెడ్డిపాలెం, చినమాంబట్టు, మంగళంపాడు, వెంగళపొన్నూరు గ్రామాల్లో స్కూలు భవనాలు ప్రారంభించారు. పొలూరు జయమ్మ స్కూలు భవనానికి వెంగళపొన్నూరులో వీరదీపాలు వెలిగించారు అ గ్రామసర్పంచ్ శ్రీమతి ఇరువేల రూపాయలు విరాళమిచ్చిందట; మంత్రి అభినందించారు. వాటంబేడులో 57 ఇళ్ల కాలనీకి రిబ్బను కత్తిరించారు. ఇప్పటికింక చాలిద్దాం!

నిర్యాణం

●

మా తల్లి

## శ్రీమతి అడపాల వెంకటసుబ్బమ్మ

( పార్లపల్లి, స్వర్గీయ అడపాల సుబ్బారెడ్డిగారి ధర్మపత్ని )

**11-6-1984** తేది సోమవారం స్వర్గస్థురాలైనది.

వారి కర్మక్రతువులు

**22-6-84** తేది శుక్రవారం నిలుపు

**23-6-84** తేది శనివారం ఎత్తురేవు

కొత్తవంగల్లు మజరా శ్రీనివాసపురంలో జరుగును.

వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ-

కుమారులు : వెంకట్రామరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, గోపాలరెడ్డి.

కుమార్తె - అల్లుడు : మోచర్ల పర్వతవర్ధనమ్మ - దశరథరామరెడ్డి,



జననం : **11-5-1925**

● ●

●

సంస్మరణ

అందరికీ మంచిగావుండి, అందరి మన్ననలు పొందిన.

మా అభివృద్ధికారకుడు, పూజనీయుడు

## రావూరు జయరామరెడ్డిగారు

( చీఫ్ ఆర్టిస్ట్ - వాహిని స్టూడియోస్ - మద్రాస్ )

**7-6-1984** తేది స్వర్గస్థులైరి

వారి పవిత్రాత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము,

**భార్య : వెంకటసుబ్బమ్మ**

కుమారులు - కోడళ్ళు : రఘునాథరెడ్డి — సుమతి, రవికుమార్‌రెడ్డి — సుప్రజ
అనిల్‌కుమార్.

కుమార్తెలు- అల్లుళ్ళు : ఆనం జ్యోత్స్నాదేవి — కృష్ణారెడ్డి.
గండవరపు రోష్నాదేవి — కృష్ణానందరెడ్డి

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thippirajuvari Street Nellore - (A. P.)